# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 16.07.2025 | 24 క్యారెట్లు 9,88.300 | కిలో వెండి 1,20,000 | 30 °C | సంపుటి:3 | సంచిక:197

www.vishalabharati.com


## పాలిసెట్‌లో 65.5 శాతం సీట్ల భర్తీ



**హైదరాబాద్:** పాలిసెట్ కౌన్సెలింగ్‌లో ఎట్టకేలకు సాంకేతిక విద్యావిభాగం విద్యార్థులకు కాలేజీల్లో సీట్లు కేటాయించింది. వెబ్‌సైట్‌లో కౌన్సెలింగ్ డేటా ఎరేజ్ అవ్వడం, దాన్ని వారం రోజుల తర్వాత రికవరీ చేయడంతో ముందుగా ప్రకటించిన తేదీకంటే పది రోజులు ఆలస్యంగా మంగళవారం సీట్లు కేటాయించారు. తొలివిడతలో 65.5 శాతం సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఈసారి ప్రభుత్వ కాలేజీలకే విద్యార్థులు ప్రాధాన్యమిచ్చారు. వీటిల్లోని మొత్తం సీట్లలో 82 శాతం నిండగా, ప్రైవేట్ కాలేజీల్లో కేవలం 50 శాతం సీట్లు మాత్రమే నిండాయి. మొదటి విడత సీట్ల భర్తీ తర్వాత ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో 10,012 సీట్లు మిగిలాయి. అయితే, వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నా.. రెండు వేలమందికి సీట్లు రాకపోవటం గమనార్హం.



## స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి

- బీసీ రిజర్వేషన్లు, కోర్టు ఆదేశాలతో వేగం
- జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీ కీలక ఆదేశాలు
- గత సంవత్సరాలుగా గ్రామాల్లో సర్పంచులు లేరు
- ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామాల పాలన
- ప్రభుత్వం మొదట ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనుంది
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆమోదం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందడి మొదలైంది. గత సంవత్సర కాలంగా గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో, ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామాల పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో.. ఎన్నికల కోసం ఆశావాహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం మొదట ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తోంది. ఈ మేరకు అధికారులకు అవసరమైన సూచనలు కూడా చేసింది. ఎంపీటీసీ ఎన్నికల తర్వాతే సర్పంచ్ ఎన్నికలు ఉంటాయని తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీసీ రిజర్వేషన్లు కీలక అంశంగా మారాయి. తెలంగాణ కేబినెట్ ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం అమలు కోసం పకడ్బందీగా ఒక ప్రత్యేక ఆర్డినెన్స్ (జీవో) రూపొందించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది, తద్వారా ఎటువంటి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా చూస్తోంది. కాగా, తెలంగాణ హైకోర్టు కూడా ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 నెలల్లోపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను

మిగతా 2లో



## ఏపీకి బిగ్ ఝలక్

### ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి తెలంగాణ ప్రభుత్వం బిగ్ ఝలక్

- బనకచర్ల ప్రాజెక్ట్ పై చర్చించడానికి సిద్ధంగా లేమని తేల్చి చెప్పింది
- ముఖ్యమంత్రుల సమావేశం నేపథ్యంలో ఈ వాదన లేవదీసింది
- కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ లేఖ సైతం రాసింది
- బుధవారం ఢిల్లీలో అంతర్-రాష్ట్ర సమావేశం జరగనుంది
- బనకచర్ల ప్రాజెక్టుపై మాత్రమే చర్చించాలంటున్న ఏపీ
- దీనికి వేర్వేరు అజెండాలను సిద్ధం చేసిన తెలంగాణ ప్రభుత్వం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి తెలంగాణ ప్రభుత్వం బిగ్ ఝలక్ ఇచ్చింది. బనకచర్ల ప్రాజెక్ట్ పై చర్చించడానికి తాము ఎంతమాత్రం సిద్ధంగా లేమని తేల్చి చెప్పింది. బనకచర్ల సింగిల్ పాయింట్ అజెండాతో దేశ రాజధానిలో జరిగే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నేపథ్యంలో తెలంగాణ ఈ వాదన లేవదీయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ లేఖ సైతం రాసింది. బుధవారం ఢిల్లీలో జరగనున్న అంతర్-రాష్ట్ర సమావేశం అజెండాలో బనకచర్ల ప్రాజెక్టును చేర్చడంపై తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్ట్ నిబంధనలకు విరుద్ధమని, దీనిపై చర్చించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. కేంద్ర జల్ శక్తి మంత్రి సమక్షంలో ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డితో ఈ సమావేశం ఏర్పాటైంది. ఇందులో పాల్గొనడానికి చంద్రబాబు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ పరిస్థితుల మధ్య తెలంగాణ ప్రభుత్వం తాజాగా లేఖ రాయడం- ముఖ్యమంత్రుల సమావేశం నిర్వహణపై సందేహాలు లేవనెత్తినట్టయింది. 82,000 కోట్ల రూపాయల గోదావరి-బనకచర్ల నదుల అనుసంధాన ప్రాజెక్టుపై మాత్రమే చర్చించాలని ఏపీ ప్రభుత్వం జల్ శక్తి మంత్రిత్వ శాఖకు సింగిల్ అజెండాను సమర్పించిన విషయం తెలిసిందే. తెలంగాణ మాత్రం దీనికి భిన్నంగా రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన వేర్వేరు అజెండాలను కేంద్రానికి పంపింది. ఇందులో- కృష్ణా నదిపై పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వడం, పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులకు జాతీయ ప్రాజెక్టుల హోదా కల్పించడంతో పాటు వాటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్రమే చేయడం, తుమ్మిడిహెట్టి వద్ద పూర్తయిన ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయింపును ఇందులో చేర్చింది. దీనితో పాటు- త్వరితగతిన సాగునీటి పథకాల ప్రయోజన కార్యక్రమం కింద తెలంగాణకు అన్ని రకాల సహాయ, సహకారాలను

మిగతా 2లో



### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు

## లీగల్ నోటీసులు

- తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది
- డిప్యూటీ సీఎంకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లీగల్ నోటీసులు
- రోహిత్ వేముల కేసులో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణ
- న్యాయవాది విజయకాంత్ ద్వారా ఈ నోటీసులు జారీ
- మూడు రోజుల్లోగా క్షమాపణ చెప్పాలని డిమాండ్
- రోహిత్ 2016 జనవరి 17న ఆత్మహత్య చేసుకున్నారు

2

### కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు

## దారుణ హత్య?



- కొల్చారం మండలానికి చెందిన కాంగ్రెస్ యువనేత మారెల్లి అనిల్ అనుమానాస్పద రీతిలో మృతి
- మెదక్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ అనిల్ మృతదేహాన్ని కారులో గుర్తించారు
- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు
- పోస్టుమార్టం కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు
- ఘటనా స్థలంలో బుల్లెట్లు గుర్తించిన పోలీసులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మెదక్ జిల్లా కొల్చారం మండలానికి చెందిన కాంగ్రెస్ యువనేత మారెల్లి అనిల్ (35) అనుమానాస్పద రీతిలో మృతిచెందారు. కొల్చారం మండలం వరిగుంతం గ్రామ

మిగతా 2లో

## ఏసీబీ అదుపులో కాళేశ్వరం మాజీ ఈఎన్‌సీ మురళీధర్ రావు



### ఇరిగేషన్ శాఖలో జరుగుతున్న అక్రమాల పైన ఏసీబీ దృష్టి

- కాళేశ్వరం ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతి పైన ఫోకస్
- ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు మాజీ ఈఎన్సీ హరీ రామ్, ఈఈ నూనె శ్రీధర్ లు అరెస్ట్
- ఇప్పుడు తాజాగా మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు ఇంట్లో సోదాలు
- ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటాయింపుల్లో భారీగా అవకతవకలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇరిగేషన్ శాఖలో జరుగుతున్న అక్రమాల పైన ఏసీబీ దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతి పైన ఫోకస్ చేస్తున్న ఏసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు మాజీ ఈఎన్సీ హరీ రామ్, ఈఈ నూనె శ్రీధర్ లను అరెస్టు చేసింది. ఇప్పుడు

మిగతా 2లో

## కిల్లర్ వైఫ్



- వివాహేతర సంబంధాలు పచ్చని కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి
- సంబంధానికి అడ్డుగా ఉన్నారన్న కోపం హత్యలకు దారితీస్తున్నాయి
- ప్రియుడు, తమ్ముడితో కలిసి భర్తను హత్య చేయించి
- మోట కొండూరు మండలం కాటేపల్లి సమీపంలో ఘటన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

వివాహేతర సంబంధాలు పచ్చని కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి. తమ సంబంధానికి అడ్డుగా ఉన్నారన్న కోపం హత్యలకు దారితీస్తున్నాయి. ఇలా కుటుంబాలు చిన్నాభిన్నం అవ్వడంతోపాటు.. బాధితుల బిడ్డలు అనాధలుగా మారుతుండడం అందరిని కలవరపెడుతోంది. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించిన భార్య.. ప్రియుడు, తమ్ముడితో కలిసి భర్తను హత్య చేయించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం చేసింది. పోలీసులు రంగంలోకి దిగడంతో భార్య చివరికి కటకటాల పాలైంది. యాదాద్రి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తువుల స్వామి(38)కి మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన స్వాతితో 2005లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పల్లెర్లలోనే ఉంటూ భువనగిరి పట్టణంలోని ఓ ట్రాక్టర్ షోరూంలో మేనేజర్ గా స్వామి పనిచేస్తున్నాడు. భార్య స్వాతి కూడా ఇదే షో రూమ్ లో పని చేస్తోంది. ఇదే సమయంలో యాదాద్రి

మిగతా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
16.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



# ఏసీబీ అదుపులో కాళేశ్వరం మాజీ ఈఎన్‌సీ మురళీధర్ రావు



మొదటి పేజి తరువాయి

తాజాగా మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు ఇంట్లో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తెలంగాణ నీటిపారుదల శాఖ మాజీ ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ రావు ను అదుపులోకి తీసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఈరోజు తెల్లవారుజాము నుంచి సోదాలు కొనసాగించారు. ఏసీబీ అధికారులు సోదాల అనంతరం ఆయనను అరెస్ట్ చేసినట్టు సమాచారం. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న వ్యవహారంలో ఏసీబీ అధికారులు హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల సోదాలు జరిపారు. మురళీధర్ రావుకి సంబంధించిన కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఏసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటాయింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు ఏసీబీ అధికారులు గుర్తించి జరిపిన హెూదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన ఆధారాలు లభించినట్లు సమాచారం. ఇక ఈ కేసులో మరింత సమాచారం తెలియాల్సి ఉంది. ఇక మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు ను ఇటీవల కాళేశ్వరం కమిషన్ విచారణ జరిపింది. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు కమిషన్ అడిగిన ప్రశ్నలకు తెలియదు మర్చిపోయాను అంటూ సమాధానం ఇచ్చారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చారు . ఈ క్రమంలో మురళీధర్ రావు ఇంట్లో సోదాలు జరిపిన ఏసీబీ అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

## తెలంగాణకు అన్యాయం జరగదు



కరీంనగర్: తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

# ఏపీకి బిగ్ ఝలక్



మొదటి పేజి తరువాయి

అందించడం, 200 టీఎంసీల వరద నీటిని వినియోగించుకోవడానికి ఇచ్చంపల్లి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించడానికి అనుమతులు మంజూరు చేయడం వంటివి ఇందులో ఉన్నాయి. బనకచెర్ల ప్రాజెక్టుపై ఎటువంటి చర్చకు కూడా తాము సిద్ధంగా లేమని, దీనిపై చర్చించడాన్ని గట్టిగా వ్యతిరేకిస్తోన్నామని తెలంగాణ ప్రభుత్వం తాజాగా కేంద్రానికి లేఖ పంపింది. బనకచర్ల ప్రాజెక్టుకు చట్టబద్ధమైన అనుమతులు లేనందున దీనిపై చర్చించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. గోదావరి-బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టుకు గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, సెంట్రల్ వాటర్ కమిషన్, ఎక్స్‌పర్ట్ అప్రైసల్ కమిటీ వంటి నియంత్రణ సంస్థల నుండి తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని లేఖలో పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు ఎటువంటి అనుమతులు లభించలేదని, చట్టపరమైన, ట్రిబ్యునల్ నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయని వివరించింది. బనకచర్లపై ఎటువంటి చర్చ అయినా అనుచితమని, కేంద్ర నియంత్రణ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తుందని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. చట్టపరమైన ప్రక్రియలు, అంతర్-రాష్ట్ర ప్రోటోకాల్‌లు పాటించే వరకు బనకచెర్లపై చర్చలకు సిద్ధంగా లేదని తెలంగాణ స్పష్టం చేస్తోంది.

# స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి



మొదటి పేజి తరువాయి

30 రోజుల్లో పూర్తి చేసి, ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి సహకరించాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ప్రభుత్వం సమ్మతి తెలిపిన తర్వాత 60 రోజుల్లోపు సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు పూర్తి చేసి, ఫలితాలు ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాల నేపథ్యంలో ఎన్నికల సంఘం తమ కసరత్తును ముమ్మరం చేసింది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది డేటాను సిద్ధం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో నమోదైన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది వివరాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఈసీ సూచించింది. అలాగే, రాష్ట్రంలోని జిల్లా, రెవెన్యూ, డివిజన్, మండలం, పంచాయతీలతో పాటు వార్డుల సంఖ్య ఆధారంగా పూర్తి వివరాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్లను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ తాజా ఆదేశాలతో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు లీగల్ నోటీసులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. రోహిత్ వేముల ఆత్మహత్య కేసును ప్రస్తావిస్తూ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ రాంచందర్‌రావు ఈ చర్యకు పూనుకున్నారు. ఢిల్లీలో జరిగిన ఒక మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన వారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందని.. దళితులు, ఆదివాసీల పట్ల బీజేపీకి గౌరవం లేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తమకు పరువు నష్టం కలిగించేవిగా భావించిన రాంచందర్‌రావు, తన న్యాయవాది విజయకాంత్ ద్వారా ఈ నోటీసులు జారీ చేయించారు. రాంచందర్‌రావు పంపిన లీగల్ నోటీసులో.. భట్టి విక్రమార్క తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకొని మూడు రోజుల్లోగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో రూ. 25 లక్షల పరువు నష్టం దావా వేస్తామని, అంతేకాకుండా క్రిమినల్ కేసులను కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని నోటీసులో స్పష్టం చేశారు. రోహిత్ వేముల కేసు దర్యాప్తు ఇప్పటికే ముగిసిందని.. ఈ ఆత్మహత్యకు ఎవరూ బాధ్యులు కాదని కోర్టులో తేలిన తర్వాత కూడా ఇటువంటి ఆరోపణలు చేయడం సరికాదని రాంచందర్‌రావు విమర్శించారు. దళిత సమాజాన్ని కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ వాడుకోవాలని ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ లీగల్ నోటీసుతో తెలంగాణ రాజకీయాల్లో రోహిత్ వేముల ఆత్మహత్య కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ వివాదం ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ విద్యార్థిగా ఉన్న రోహిత్ 2016 జనవరి 17న ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ముఖ్యంగా విద్యా సంస్థలలో దళితుల పట్ల వివక్ష, అణచివేతపై పెద్ద ఎత్తున చర్చను రేకెత్తించింది. రోహిత్ ఆత్మహత్య తర్వాత అతని కుల గుర్తింపుపై తీవ్ర వివాదం చెలరేగింది. రోహిత్ వేముల మరణం భారతీయ సమాజంలో కుల వివక్ష సమస్యను మరోసారి హైలైట్ చేసింది. అతని జ్ఞాపకార్థం అనేక దళిత, విద్యార్థి సంఘాలు, పౌర హక్కుల కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఆందోళనలు, ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఘటన విద్యా సంస్థలలోని వివక్ష, అసమానతలపై లోతైన చర్చకు దారితీసి.. సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటానికి ప్రేరణగా నిలిచింది. ఇదిలా ఉండగా త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకువస్తామని, ఇది కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతుందని భట్టి విక్రమార్క ఇటీవల పేర్కొన్నారు. విద్యా సంస్థల్లో కుల, ఆర్థిక, మతపరమైన వివక్షను రూపుమాపేందుకు కర్ణాటక ప్రభుత్వం రోహిత్ వేముల బిల్లును తీసుకు రాబోతున్నట్లు తెలుస్తోంది.

# బాబు పంపిందే రేవంత్ మాట్లాడుతున్నారు



**హైదరాబాద్:** లేని గొప్పలు చెప్పుకోవడం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అలవాటుగా మారిందని, తన గురురు చంద్రబాబు కోసం తెలంగాణకు అన్యాయం చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. తిరుమలగిరి సభలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ జగదీష్‌రెడ్డి ఇవాళ మీడియాతో మాట్లాడారాయన. సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఫైర్ అయ్యారు. తెలంగాణకు రేవంత్ చేసింది ఏమీ లేదు. చెప్పుకోవడానికి ఏమీ లేదు. లేని గొప్పలు చెప్పుకోవడం ఆయనకు అలవాటు. తిరుమలగిరి సభకు స్పందనే లేదు. అందుకే సీఎం ఆ సభలో బూతులు మొదలుపెట్టారు. నానాటికీ ఆయన తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు అని జగదీష్ రెడ్డి అన్నారు. "నీళ్ళ విషయంలో మరొక సారి రేవంత్ అజ్ఞానం బయటపడింది. ఏపీ సీఎం చంద్రబాబు పంపిన దానినే రేవంత్ మీడియా ముందు మాట్లాడుతున్నారు. తద్వారా తెలంగాణకు అన్యాయం చేయాలని చూస్తున్నారు. గురుదక్షిణ కింద కృష్ణ, గోదావరి జలాలను బాబుకు అప్పజెప్పబోతున్నారు. బనకచర్ల కోసం మేడిగడ్డను గాలికి వదిలేస్తున్నారు" అని రేవంత్‌పై జగదీష్ మండిపడ్డారు. మేడి గడ్డ బ్యారేజీ, అన్నారం , సుందిల్ల నుండి బాహుబలి పంపు హౌస్ వరకు ఎక్కడైనా చర్చకు సిద్ధం" అని సవాల్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 6,47,479 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశాం. మరి మా హయంలో రేషన్ కార్డులు పంపిణీ జరగలేదని అంటున్న రేవంత్ చెంప దెబ్బకు సిద్ధమా?. ఇప్పుడు ఎన్నికలు పెడితే నల్గొండలో 12 సీట్లకు 12 సీట్లు బీఆర్ఎస్ గెలుస్తుంది. ధాన్యం ఉత్పత్తిలో నల్గొండ జిల్లాను దేశంలోనే నంబర్ వన్‌గా బీఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిదిద్దింది. ధాన్యం ఉత్పత్తిలో 3 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 40 లక్షల మెట్రిక్ టన్నుల పెంచింది బిఆర్ఎస్ ప్రభుత్వమే.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారుణ హత్య?



మొదటి పేజి తరువాయి

శివారులో మెదక్ జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా సెక్రటరీ అనిల్ మృతదేహాన్ని కారులో గుర్తించారు. మెదక్- హైదరాబాద్ రోడ్డు పక్కన వాహనం అదుపుతప్పి ప్రమాదం జరగడంతో చనిపోయాడని తొలుత భావించారు. కానీ ఘటనా స్థలంలో నాలుగు బుల్లెట్లు లభ్యం కావడంతో అనిల్ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినా, అన్ని కోణాల్లో విచారణ చేపట్టామని ఎస్సై మహ్మద్ గౌస్ తెలిపారు. పోలీసులు యువతనేత అనిల్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఉన్న అనిల్ మొదట రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని పోలీసులు భావించారు. కానీ ఘటనా స్థలాన్ని పరిశీలించగా బుల్లెట్లు కనిపించాయని ఎస్సై గౌస్ తెలిపారు. సోమవారం రాత్రి మెదక్ నుంచి స్వగ్రామం పైతరకు కారులో బయలుదేరారు అనిల్. మండలంలోని చిన్నఘనపూర్ సబ్ స్టేషన్ వద్ద కారు అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొట్టింది. అనంతరం రోడ్డు పక్కన చెట్టును కారు ఢీకొట్టినట్లు తెలిపారు. తీవ్ర గాయాలతో పడి ఉన్న అనిల్ ను స్థానికులు మెదక్ లోని ఆసుపత్రికి తరలించారు. తీవ్రరక్తస్రావం కావడంతో చికిత్స పొందుతూ అనిల్ చనిపోయారు. అనిల్ మృతిపై కాంగ్రెస్ నేతలు అనుమానాలు వ్యక్తంచేశారు. మరోవైపు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలిస్తే వారికి కొన్ని బుల్లెట్లు లభ్యం కావడంతో రోడ్డు ప్రమాదం కాదు, హత్య జరిగిందా అనే కోణంలో దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. చనిపోతూ తన ఎడమ చేతిపై అనిల్ ఓ ఫోన్ నెంబర్ రాశారని తెలుస్తోంది. హైదరాబాద్ లోని ప్రముఖ నిర్మాణ సంస్థ యజమానులతో ఓ భూమి విషయంలో వివాదం ఉన్న సమయంలో అనిల్ అనుమానాస్పద స్థితిలో చనిపోయారు. నానక్ రామ్ గూడలోని 6 గుంటల స్థలం విషయంలో అనిల్ కు, మరొకరితో గొడవలు ఉన్నాయి. కడప జిల్లాకి చెందిన ఓ ఎమ్మెల్యే కుటుంబానికి, కాంగ్రెస్ నేత అనిల్ కి కొంతకాలం నుంచి ఓ భూమి విషయంలో వివాదం ఉన్నట్లు సమాచరం. ఆ ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల వద్ద 80 లక్షలు, కారు తెచ్చినట్లు సమాచారం. 5 నెలలనుంచి బెంజ్ కారు అనిల్ వద్దనే ఉంటుంది. మెదక్ జిల్లా ప్రభుత్వాస్పత్రి మార్చురీ వద్ద అనిల్(28) తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. రియల్ ఎస్టేట్ లో అనిల్ ఎదుగుదలను ఓర్వలేకే హత్య చేశారని తల్లిదండ్రులు ఆరోపించారు. హత్యకు రియల్ ఎస్టేట్ గొడవలే కారణమని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అనిల్ డ్రైవ్ చేస్తున్న కారు విషయంలోను గొడవ జరిగిందని సమాచారం. ఓ సెటిల్ మెంట్ విషయంలో అనిల్ బెంజ్ కారు తీసుకువచ్చినట్టు ప్రచారం జరుగుతోందన్నారు.

# మలక్‌పేటలో కాల్పుల కలకలం..

**హైదరాబాద్:** మలక్‌పేటలో కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. శాలివాహన నగర్ పార్క్‌లో ఉదయపు నడకకు వెళ్లిన సీపీఐ రాష్ట్ర నాయకుడు చందు నాయక్(43)పై గుర్తు తెలియని దండుగులు కాల్పులు జరిపారు. కారులో వచ్చిన దుండగులు ఆరు రౌండ్లు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనలో చందునాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. చందు నాయక్.. తన భర్య, కుమార్తెతో కలిసి ఉదయపు నడకకు వచ్చిన సమయంలో అందరూ చూస్తుండగానే కాల్పుల ఘటన చోటు చేసుకుంది. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మృతుడి స్వస్థలం నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం నర్సాయిపల్లి. భూ తగాదాల కారణంగానే హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకొని ఆధారాలు సేకరించింది. కొన్నేళ్ల క్రితం చందు నాయక్ సీపీఐ ఎంఎల్ నుంచి సీపీఐలో చేరారు. 2022లో ఎల్బీనగర్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడిగా ఉన్నారు. మరో వైపు కాల్పులు జరిపిన రాజేశ్, సుధాకర్ మరో ఇద్దరు నిందితులు ఎస్‌వోటీ పోలీసుల ఎదుట లొంగిపోయినట్టు సమాచారం. "ఉదయం 7.30 గంటలకు ఓ వ్యక్తిపై కాల్పులు జరిగాయని సమాచారం వచ్చింది. చందునాయక్ మార్నింగ్ వాక్ చేస్తుండగా స్విఫ్ట్ కారులో వచ్చిన నలుగురు దుండగులు అతనిపై కాల్పులు జరిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నాం. నిందితుల కోసం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నాం. స్పాట్‌లో 5 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నాం. క్లూస్ టీమ్ ద్వారా అన్ని ఆధారాలు సేకరించాం. ఘటనా స్థలిలో దొరికిన బుల్లెట్లను పరిశీలిస్తే.. వెపన్‌తో ఫైరింగ్ చేసినట్టుగా ఉంది. స్పాట్‌లో ఉన్న సీసీ కెమెరాతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న అని కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నాం. పాతకక్షలు ఏమైనా ఉన్నాయా?అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాం. నిందితులు ఉపయోగించిన కారును గుర్తించాం. త్వరలోనే వారిని అరెస్టు చేస్తాం" అని డీసీపీ చైతన్య కుమార్ తెలిపారు.

# కిల్లర్ వైఫ్



మొదటి పేజి తరువాయి

జిల్లా తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ కు చెందిన సాయికుమార్ తో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి చేసింది. ఈ వివాహేతర సంబంధం కాపురంలో చిచ్చు పెట్టింది. కొద్దిరోజులుగా కుటుంబంలో గొడవలు కూడా జరుగుతున్నాయి. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను తొలగించుకునేందుకు భార్య స్వాతి పథకం వేసింది. పల్లెర్లకు చెందిన ఫ్రెండ్ వీరబాబుతో కలిసి స్వామి భువనగిరికి వెళ్ళాడు. ఇద్దరూ బైక్ పై అర్ధరాత్రి స్వగ్రామానికి బయలుదేరారు. మోట కొండూరు మండలం కాటేపల్లి సమీపంలోని బ్రిడ్జి దాటగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ కారు ఢీ కొట్టింది. కారు.. బైక్ ను 50 మీటర్ల దూరం ఈడ్చుకువెళ్లింది. దీంతో అక్కడికక్కడే స్వామి మృతిచెందగా, బైక్ పై వెనక కూర్చున్న వీరబాబు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తీవ్రంగా గాయపడిన వీరబాబును మెరుగైన చికిత్స కోసం పోలీసులు హైదరాబాద్ కు తరలించారు. తొలిత పోలీసులు కూడా రోడ్డు ప్రమాదంగానే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు.

ఈ ప్రమాదంపై తమకు అనుమానం ఉందని, భార్య స్వాతి తరుపువారే హత్య చేసి ఉంటారని స్వామి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు స్వామి భార్య స్వాతి, బావమరిది మహేష్ లను అదుపులోకి తీసుకుని విచారించగా, అసలు విషయం బయటపడింది. భర్త స్వామిని అడ్డు తొలగించుకునేందుకు తమ్ముడు మహేష్, తనతో సన్నిహితంగా ఉండే సాయికుమార్ తో కలిసి స్వాతి ప్లాన్ వేసింది. వీరబాబుతో వెళ్లిన తన భర్త స్వామి లొకేషన్ ను మొబైల్ ద్వారా స్వాతి ట్రాక్ చేసింది. భువనగిరి నుండి పల్లెర్లకు వస్తున్న విషయాన్ని సాయి కుమార్ కు స్వాతి చెప్పింది. భువనగిరిలో ఓ కారు అద్దెకు తీసుకొని స్వాతి తమ్ముడు మహేష్ తో పాటు మరో స్నేహితుడు కలిసి సాయికుమార్ బయలుదేరారు. మోట కొండూరు మండలం కాటేపల్లి వద్ద స్వామి బైక్ ను కారుతో స్వామి బలంగా ఢీకొట్టాడు. అనంతరం అక్కడే ఉన్న మామిడి తోటలో కారును వదిలేసి పరారయ్యారు. స్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. రోడ్డు ప్రమాదంలో స్వామి చనిపోయాడనే వార్తను పల్లెర్లలోని కుటుంబ సభ్యులకు తెలిసి లబోదిబో మన్నారు. తన భర్త తనకు అన్యాయం చేశాడంటూ ఏమీ తెలియనట్లుగా స్వాతి నటించింది. స్వామి బాబాయి అయిలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు స్వాతి కాల్ డేటాతో బండారం బట్టబయలైంది. ఈ ఘటనలో స్వాతి, మహేష్, సాయికుమార్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం
16.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ఆలయం అభివృద్ధికి రూ.20 వేల విరాళం

## బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట కాలనీ లో ఉన్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయాన్ని ఈరోజు సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, ఆలయ అభివృద్ధికి గాను తన వంతు సహకారంగా 20000 రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ వారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరిపై ఆ పోచమ్మ తల్లి దీవెనలు ఉండాలని, అందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు , కాలనీ వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# చట్టాలపై అవగాహన కార్యక్రమం

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి - ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్

**వాజేడు, విశాలభారతి:**

పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల యువతకు ప్రభుత్వ చట్టాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థాలను వినియోగించ రాదు అని తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మట్ ధరించవలెను ట్రిపుల్ రైడ్ ప్రయాణించరాదు అలాగే వాహనాలు కు సంబందించిన పేపర్స్, ఇన్సూరెన్స్ డ్రైవర్ వాహన లైసెన్స్, తప్పని సరిగా కలిగి ఉండవలెను అలాగే అమ్మాయిల జోలికి వెళ్ళరాదు పోక్సో ఆక్ట్ పైన అవగాహనా కలిగి ఉండాలని పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ యువతకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ క్రమంలో ములుగు గౌరవ ఎస్పీ ఏర్పాటు చేసినటు వంటి అభయ మిత్ర కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం క్రిష్ణాపురం లో ఏర్పాటు చేసి యువతకి వాలీబాల్ కిట్ అందజేశారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు 13,వ వార్డు వెంకటరమణ కాలనీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ బత్తుల విప్లవ్ గౌడ్, మోగుదాల రమేష్,వర్కాల కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్,మాజీ కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ, అంతటి బాలరాజ్,సంధగల్ల సతీష్,పాక చిరంజీవి, మాజీ సర్పంచ్ బొంగు జంగయ్య, తూర్పునూరు రవి గౌడ్, ఆంజనేయులు చారి, గోపాల్, గోవింద్, వెంకటేశం, బాబు, రమేష్ గంగారం, నాగేష్ మల్లేష్, శీను,తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## ఝాన్సీ రెడ్డిపై దుష్ప్రచారం చేసే అర్హత తిరుపతి రెడ్డికి లేదు

## పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేసిన ఏడుగురు బహిష్కరణ

**తొర్రూరు, విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీలో నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర యువ నాయకులు నరేందర్ పవార్ లు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను ఖండిస్తున్నామని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అమెరికాలో విలాసమైన జీవితాన్ని వదిలి సేవలందిస్తున్న ఝాన్సీ రెడ్డి పై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఝాన్సీ రెడ్డి ఎలాంటి ఒత్తిడి చేయలేదని అన్నారు. పార్టీ హద్దులు దాటితే ఎంతటి వారైనా పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. అనేక సమావేశాలలో తిరుపతిరెడ్డి నా వారసుడని ఝాన్సీ రెడ్డి చెప్పిందని, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కాకుండా ఆయనను గుర్తించిందన్నారు. ఆమెపై దుష్ప్రచారం చేశాడని, ఝాన్సీ రెడ్డిని పాత,కొత్త అనడానికి,ప్రశ్నించే అర్హత తిరుపతి రెడ్డి లేదన్నారు. తిరుపతి రెడ్డి టీం సభ్యుల ఆటలు ఝాన్సీ రెడ్డి దగ్గర సాగవున్నారు. ఝాన్సీ రెడ్డి ద్వారా లబ్ధి పొందిన కొంతమంది ఆమెపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఝాన్సీ రెడ్డిని మోసం చేసేందుకే కొంతమంది కాంగ్రెస్ పార్టీలో వచ్చారని, ఝాన్సీ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊరుకోరని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, రాయపర్తి,పెద్దవంగర మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని పాలకూర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ భవనంలో చైర్మన్ పాలకూర్ల మురళి చేతుల మీదుగా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన బండ్ల కృష్ణ తన స్వగృహంలో అమ్మ అనే పేరుతో గ్రంథాలయాన్ని స్థాపించారు. ఈ విషయం తెలుసుకున్న చైర్మన్ పాలకూర్ల మురళి వెంటనే స్పందించి తన వంతు సహాయంగా 100 పుస్తకాలను బండ్ల కృష్ణ కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు చరవానికి దూరంగా ఉండాలని పుస్తకలను చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు. తన ఇంట్లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన బండ్ల కృష్ణకు మురళి ప్రత్యక్షంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్,సిలువేరు శ్రీనివాస్,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా టీసీఈఐ ఈవెంట్

## ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదానం

## పలు విభాగాల్లో 100కు పైగా అవార్డులను అందజేత

**దరాజేంద్రనగర్, విశాలభారతి:**



తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో టీసీఈఐ ఈవెంట్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2025 ప్రదానోత్సవం అట్టహాసంగా సాగింది. గండిపేట-ఉస్మాన్ సాగర్ రోడ్‌లో ఉన్న సవాయ కన్వెన్షన్ లో 'డిజైన్ బై రాజా - టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో మంగళవారం రాత్రి తెలంగాణ సహా దేశవ్యాప్తంగా పలువురికి 4 ప్రధాన విభాగాలతో పాటు విభిన్న విభాగాలలో 100కు పైగా అవార్డులను అందించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి హాజరయ్యారు. టీసీఈఐ అధ్యక్షుడు బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, ఎక్సలెన్స్ అవార్డ్స్ కన్వీనర్ రమేష్ కే. ముప్పన, కో కన్వీనర్లు సుధాకర్ యెరాబాది, హిరేష్ రెడ్డి, టీసీఈఐ వర్కింగ్ కమిటీ ముఖ్య అతిథులతో కలిసి అవార్డులు అందజేశారు. అదేవిధంగా 'పెర్ల్ ఆఫ్ హైదరాబాద్' విభాగంలో తెలంగాణలో పనిచేస్తున్న ఈవెంట్ నిర్వాహకులను సత్కరించారు. దీంతో పాటు 'జెమ్ ఆఫ్ ఇండియా' విభాగంలో భారతీయ ఈవెంట్స్ పరిశ్రమలో అత్యుత్తమ నైపుణ్యాన్ని కనబరిచిన వారికి అవార్డులు ఇచ్చారు. ఇక 'జెడ్ ఆఫ్ హైదరాబాద్' విభాగంలో స్థిరమైన నైపుణ్యాన్ని ప్రదర్శించిన వారికి పురస్కారాలు అందజేశారు. వీరిలో స్వస్తిక్ సప్లైయింగ్ కంపెనీకి చెందిన అనిల్ కుమార్ లకోటియా, క్యాట్‌ప్రో ఈవెంట్స్ అండ్ ఎంటర్‌టై మెంట్ లిమిటెడ్‌కు చెందిన పింగళి విద్యాసాగర్, ఎ టు జెడ్ ఫంక్షన్ ఆర్గనైజర్స్‌కు చెందిన ఎండీ మక్సూద్ అలీ, మొఘల్ క్యాటరర్స్‌కు చెందిన మోయిన్ ఖాన్, క్లాసిక్ 3 గ్రూప్‌కు చెందిన కిషన్ అగర్వాల్ ఉన్నారు. తెలంగాణలో ఈవెంట్ రంగ వృద్ధికి కృషి చేసిన ది నామ్‌ధారి బిజినెస్ గ్రూప్‌కు చెందిన సూరత్ సింగ్ మల్హోత్రా, మ్యూజికల్ వేవ్స్‌కు చెందిన కొమ్ము ఆదర్శ్ కుమార్ జీవిత సాఫల్య పురస్కారాలను ప్రదానం చేశారు. ఇవి కాకుండా ముఖ్యమైన అవార్డు విభాగాలలో ఈవెంట్ ఆఫ్ ది ఇయర్, బెస్ట్ కార్పొరేట్ ఈవెంట్ మేనేజర్, బెస్ట్ వెడ్డింగ్ ప్లానర్, బెస్ట్ డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లానర్, బెస్ట్ ఎంఐసీఈ ఈవెంట్ ప్లానర్‌లతో పాటు సౌండ్, లైటింగ్, టెక్నాలజీ ఫర్నిచర్ ఇన్వెంటరీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారు అవార్డులు గెలుపొందారు. టీసీఈఐ వర్కింగ్ కమిటీ సమక్షంలో జయేష్ రంజన్ పటేల్ రమేష్ రెడ్డి విజేతలకు అవార్డులను అందజేశారు.

# వరద నీటి కాలువలను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం



**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జీ హెచ్ యం సి ఉన్నత అధికారులతో కలసి మునుగనూర్ కల్వెర్ట్ వద్ద ఉన్నటువంటి వరదనిట్టి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మునుగనూర్ కల్వెర్ట్ నుండి బంజారా కాలనీ మీదుగా వెళుతున్నటువంటి వరద నిట్టి కాలువ కనెక్టివిటీ దాదాపు 20-30 మీటర్ల పనులు పూర్తి కాకపోవడంతో వర్షాలు పడినప్పుడల్లా పరిసరాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ అధికారులకు వివరించడం జరిగింది. జీ హెచ్ యం సి ఉన్నత అధికారులు ఎస్సి అశోక్ రెడ్డి వెంటనే పూర్తి స్థాయి లో వరద నిట్టి కాలువ నిర్మాణం పనులు పూర్తి చేస్తాం అని, అదేవిధంగా వర్షాకాలంలో వరద నీటి కాలువల వద్ద అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఏ ఇ హేము నాయక్ కు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఇ కనకయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, నాయకులు బాలు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం



## ముష్కి చెరువు ఎఫ్ టి ఎల్ ఆక్రమణలపై సీరియస్

## చెరువులో మురుగునీరు కలవడంపై మండిపాటు

## పరిష్కారం చూపించాలని అధికారులకు ఆదేశాలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం చేశారు. మణికొండ మున్సిపల్ పరిధిలోని ముష్కి చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో వెలసిన ఆక్రమణలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అదేవిధంగా చెరువులో మురుగునీరు కలవడంపై ఆయన మండిపడ్డారు. చెరువు దగ్గర జరుగుతున్న విధ్వంసం పై స్థానికంగా నివాసం ఉంటున్న హాల్ మార్క్ విసినియా, అదేవిధంగా మై హోమ్ అవతార్ గేటెడ్ కమ్యూనిటీలకు చెందిన పలువురు సోమవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ధ్రువంశ్ అనే స్వచ్ఛంద సంస్థ తత్వా అనే రియల్ సంస్థ సౌజన్యంతో కొన్ని రోజులుగా చెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, చెరువు అభివృద్ధి పేరుతో ముష్కి చెరువు పరిధిని తగ్గించారని పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం ముష్కి చెరువును మణికొండ మున్సిపాలిటీ, ఇరిగేషన్ అధికారుల సమక్షంలో పరిశీలించారు. చెరువులో మురుగునీరు ఎందుకు కలుస్తుందని ఆయన ప్రశ్నించారు. చెరువు సుమారు 52 ఎకరాల విస్తీర్ణం అయితే సుమారు 12 ఎకరాల్లోనే అభివృద్ధి పనులు ఎందుకు చేపట్టారని మండిపడ్డారు. ఇష్టారాజంగా కట్టలు నిర్మించడాన్ని ఆయన తప్పు పట్టారు. అడ్డగోలుగా వ్యవహరించిన ధ్రువంశ్ సంస్థ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులో మరుగు నీరు కలవకుండా ఏరియల్ సర్వే చేపిస్తామని ఆయన స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. మురుగునీటి సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. దీంతోపాటు చెరువు ఎఫ్టీల్ పరిధిలో పోసిన మట్టి కుప్పలను కూడా తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. నిబంధనల మేరకే వ్యవహరించాలని ఆయన సూచించారు. లేదంటే తాము కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇరిగేషన్ శాఖ ఈఈ, ఏ ఈ, స్థానికులు గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## అధిక మార్కులు సాధించిన విద్యార్థి తల్లిదండ్రులకు సన్మానం

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలం సింగరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలను మరియు వారి తల్లితండ్రులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రాథమిక పాఠశాల సింగరాజుపల్లి లో గత విద్యా సంవత్సరం 5 వ తరగతి లో అధిక మార్కులు సాధించి టాపర్ గా నిలిచిన వారాల సోమరాజు(కారొబార్)జ్యోతి దంపతుల కుమారుడు అరున్ కుమార్ కు సిల్వర్ మెడల్ బహుకరించి తల్లి తండ్రులను ఘనంగా సన్మానించడంజరిగింది. ఆ తరువాత పాఠశాలలో నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థుల తల్లితండ్రులను కూడా ఘనంగా సన్మానించారు.

## గ్యాస్ లీక్ అయి మంటలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**



సిలిండర్ లో నుంచి గ్యాస్ లీక్ కావడంతో ఓ ఇంట్లో మంటలు చెల్లరేగాయి. ఈ సంఘటన మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టీఎన్జీవో కాలనీలో మంగళవారం మధ్యాహ్నం జరిగింది. ఇన్స్పెక్టర్ నరేందర్ కథనం ప్రకారం.. చెన్నమ్మ అనే మహిళ తన ఇంట్లో మధ్యాహ్నం 2.15 గంటలకు సిలిండర్ వెలిగిస్తుండగా పాత పైపు కారణంగా గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. విషయం గమనించిన స్థానికులు వెంటనే సిలిండర్ను బయటకు తీసుకొచ్చి మంటలను ఆర్పివేశారు. ఇంట్లో మంటలు రేగడంతో టీవీ కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంది. ఎలాంటి బ్లాస్టు జరగలేదని ఇన్స్పెక్టర్ స్పష్టం చేశారు.




## రిజిస్ట్రేషన్ చేసుకున్న ఇసుక వాహనాల ద్వారానే రవాణా చేసుకోవాలి

## ఎంపీడీవోశ్రీకాంత్ నాయుడు

**వాజేడు, విశాలభారతి:**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు జరుగుతున్న లబ్ధిదారులు ఇకనుంచి మన ఇసుక వాహనం యాప్ లోనే ఇసుకను బుక్ చేసుకోవాలని ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు తెలిపారు వాజేడు మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పేరుతో ఇతర అవసరాలకు ఇసుకను ఇష్టారాజ్యంగా తరలిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తుండడంతో జిల్లా ఉన్నతాధికారులు మన ఇసుక వాహన పాలసీ తీసుకువచ్చారని ఇందిరమ్మ లబ్ధిదారులు ఇసుక కోసం ఇతర వాహనాలపై ఆధార పడవద్దని ఇసుకతోలకాలకు సంబంధించి కొంతమంది ట్రాక్టర్ల యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వాళ్ళ ద్వారానే ఇసుక తోలకాలు ఉంటుందని ఇతర వ్యక్తుల ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తే వాహనాలను సీజ్ చేయాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న యువతి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

చున్నీతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన అబ్దుల్లా పూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్మెట్ మండలం ఉమెర్ ఖాన్ గూడ గ్రామంలో మంగళవారం రోజు ఉదయం 10:30 నిమిషాల సమయంలో శ్యామల్ ప్రియదర్శిని (18) తండ్రి కపింద్ర శ్యామల్ దక్షిణ కొరియా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన యువతి ఉమేర్ ఖాన్ గూడ గ్రామం అబ్దుల్లాపూర్మెట్ మండలం రంగారెడ్డి జిల్లా నందు నివాసం ఉంటున్నట్లు తన ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి చున్నీతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఇన్స్పెక్టర్ తెలిపారు, మృతురాల్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ మార్చురికి తరలించడం జరిగిందని తెలిపారు.



# విద్యార్థుల క్రమశిక్షణ ఎదుగుదలకు మార్గం

### హయత్ నగర్ కోర్ట్ సెవెంత్ మేజిస్ట్రేట్ ఫారీనా బేగం

**ఎల్బీనగర్, విశాలభారతి:**

కుంట్లూర్ జడ్పీహెచ్ఎస్ లో మన ఊరు మన పిల్లలు ఎదగాలని మంచి బాటలో నడవాలని ఆకాంక్షిస్తూ పూర్వ విద్యార్థి, రంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ ఎక్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,అడ్వకేట్ చుంచు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథి హయత్నగర్ కోర్ట్ 7TH మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఫారీనా బేగంతో కలిసి హైస్కూల్ విద్యార్థులకు డైరీలు పంపిణీ చేయడం జరిగింది ..ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులు హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోడెం ప్రభాకర్ గౌడ్ , ఎంఈఓ జగదీశ్వర్, హెచ్ఎం సురేఖ,మాజీ కౌన్సిలర్ సాదుల శ్రీనివాస్ ,బంగారు శశి కుమార్ (అడ్వకేట్), మహేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జగన్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# రామకృష్ణ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం ఉదయం కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు జలమండలి అధికారులతో కలిసి డివిజన్లోని రామకృష్ణ నగర్ లో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ సదుపాయం లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసనతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని, కార్పొరేటర్ కి వివరించడంతో వారి వెంటనే సంబంధిత జలమండలి మేనేజర్ వాహినితో రామకృష్ణ నగర్ లో పూర్తి స్థాయిలో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం కోసం ఎస్టిమేషన్స్ రూపొందించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ ని బోనాల పండుగకు ఆహ్వానించిన రాఘవేంద్ర కాలనీవాసులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ లోని రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఈ నెల 20వ తేదిన హయత్ నగర్ డివిజన్ లోని పలు కాలనిలో బోనాల పండుగ సందర్భంగా రాఘవేంద్ర కాలనీ నందు నిర్వహించే బోనాల వేడుకలో పాల్గొనాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు సంఘీ అశోక్,రాఘవేంద్ర కాలనీ దేవాలయ కోశాధికారి సూర్య నారాయణ, ప్రధాన కార్యదర్శి నరహరి, కాలనీ ప్రధాన కార్యదర్శి చిన్న తదితరులు పాల్గొన్నారు.



# బూత్ స్థాయి అధికారులకు జాతీయస్థాయి శిక్షణ

**తిరుమలగిరి, విశాలాభారతి:**

తిరుమలగిరి మండలంలోని బూతు లెవెల్ అధికారులకు ఓటర్ లిస్టులో ఉన్న డబుల్ మరియు చనిపోయిన వారి జాబితాను మొత్తం సవరణ చేయాలని ఈరోజు జిల్లా పరిషత్ హైస్కూల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి. హరి ప్రసాద్, నాయిబ్ తహసిల్దార్ ఎస్ కే జాన్ మహమ్మద్, మాస్టర్ ట్రైనర్స్ అశోక్ రెడ్డి, సత్యనారాయణ, బిఎల్ వో సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల శాఖలో ముగ్గురి బదిలీ

**హైదరాబాద్:** వాణిజ్య పన్నులశాఖలో ముగ్గురు అదనపు కమిషనర్లపై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. చాలాకాలంగా డివిజన్లు వదిలి వెళ్లని వీరు అధికారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అదనపు కమిషనర్లుగా పదోన్నతులు పొందినా డివిజన్లు వదిలి వెళ్లడానికి ఈ ముగ్గురు ఒప్పుకోవట్లేదని వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో వీరిపై బదిలీ వేటు పడింది. సికింద్రాబాద్ నుంచి వాసవీ జగన్నాథం, అబిడ్స్ నుంచి లావణ్య, మాదాపూర్ నుంచి గీతకు స్థానభ్రంశం కల్పించింది. వారి స్థానాల్లో ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న జాయింట్ కమిషనర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శి రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో అబిడ్స్ అదనపు కమిషనర్ లావణ్య.. అధికారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు– ఫిర్యాదు అందింది. ఈ వ్యవహారంపై మీడియాలో వచ్చిన కథనాలపై ప్రభుత్వం స్పందించింది.

## వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు

**అమరావతి:** తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్ర దుమారమే రేగింది.. అయితే, ఈ వ్యవహారంలో వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై ఏపీ హైకోర్టు సీరియస్ అయ్యింది.. ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలను హైకోర్టు తప్పుబట్టింది.. మహిళా ఎమ్మెల్యేపై ఆ వ్యాఖ్యలు ఏంటి? అంటూ మండిపడింది.

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### ఇబ్రహీంపట్నం మండలంలో ఎస్టియు సభ్యత్వ సేకరణ కార్యక్రమం

### ఎస్టియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండు రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:**



ఉపాధ్యాయ, ఉద్యోగులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని ఎస్టియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని శేరిగుడ, నాయినంపల్లి, పోల్కంపల్లి, దండుమైలారం, రాయపోల్, ఇబ్రహీంపట్నం పాఠశాలలో ఎస్టియు సభ్యత్వ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ఉపా ధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో ఎస్టియు కీల కంగా పనిచేస్తుందన్నారు. జిపిఎఫ్ బిల్లులు, సరెండర్ బిల్లులు, సప్లమెంటరీ బిల్లులు గత రెండు ఏళ్లుగా పెండింగులో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి నెల రూ .700 కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్ నుంచి హెచ్ఎం లకు , ఎస్జిటి నుండి స్కూల్ అసిస్టెంట్లకు బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలు చేయకుండా పదోన్నతులు కల్పిస్తే సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోతారని తెలిపారు. కేజీబీవీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉపాధ్యాయులను, ఉద్యో గులకు పే స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వెంటనే వర్తిం్గ పజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు తిరుమలేష్, మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, గోపాల్, రవికుమార్, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న టేకు కలప పట్టివేత




### సమాచారం సేకరిస్తుండగా పరారైన ఇద్దరు వ్యక్తులు

**వాజేడు, విశాలభారతి:**

మండల పరిధి గణపురం వద్ద 3.10 లక్షల విలువైన టేకు కల్పన తరలిస్తుండగా ఫారెస్ట్ అధికారులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ఎవరికి అనుమానం రాకుండా వరి పొట్టు బస్తాలను కలపా దుంగలపై వేసి ఎంచక్కగా తరలిస్తామని అనుకున్న దొంగలకు ఫారెస్ట్ అధికారులు జలక్ ఇచ్చారు అక్రమంగా విలువైన టేకు కలపను తరలి స్తున్న వాహనం పట్టుబడిన వివరాలు దూలాపురం రేంజర్ బాలకృష్ణ వెల్లడించారు. మండలంలోని ఘనపురం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల 45 నిమిషాలకు ఈ ప్రాంతంలోని వెంకటాపురం వైపు నుంచి వస్తున్న గూడ్స్ ట్రాలీ వాహనమును ఆపి తనిఖీ చేయక 8 పెద్ద టేకు దుంగలు ఎఫ్ డి ఓ వాసు బాబు చూశారు వాహనంలో డ్రైవర్తోపాటు మరో వ్యక్తి ఉండగా వివరాలు సేకరిస్తుండగా ఇద్దరు వ్యక్తులు సిబ్బంది కళ్ళు గప్పి పరారయ్యారు పట్టుకున్న టేకు కలపను అదే వాహనం వెంకటాపురం డివిజన్ కార్యాలయం తరలించి పంచనామ నిర్వహిoచారు. వెంకటాపురం మండలంలోని ఆలుబాక వైపు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రముకు వాహనం వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు పట్టుకున్న టేకు కలప విలువ సుమారు 3.10 లక్షలు ఉంటుందని తెలిపారు.



## ప్రోగ్రేసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్

**దేవరుప్పుల, విశాలభారతి:**

పిఆర్ టియు టిఎస్ దేవరపుల మండల శాఖ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని ఉపాధ్యాయ యొక్క సభ్యత్వ నమోదును జెడ్ పిఎస్ఎస్ దేవరప్పుల పాఠశాలలో ప్రారంభించిన అనంతరం, అన్ని పాఠశాలలో పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి గారు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తూ, ప్రభుత్వ పాఠశాల బాలబాలికలకు ఉత్తమ విద్యను అందించాలని, హక్కులతో పాటు విధులు సక్రమంగా నిర్వహించాలని, పిఆర్ టియు సంఘం ఉపాధ్యాయుల శ్రేయస్సు కొరకు పనిచేస్తుందని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డీఏలు, బిల్లుల చెల్లింపు నూతన పిఆర్ సి కొరకు తగు కార్యాచరణలో ముందుకెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు అంబటి అంజయ్య, తిరుపతిరెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించగా రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు దోసపాటి శ్రీనివాస్, పసునూరి సోమరాజు, లక్ష్మణ్ రావు, కిరణ్ కుమార్, భీమా, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుదాఘాతానికి గురై ఎద్దు మృత్యువాత

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలం, పడమటి తండాకు చెందిన ఏ.కాండియా రోజు మాదిరిగానే వ్యవసాయ పొలం వద్ద ఎద్దును మేపుతున్నాడు. ఈక్రమంలో పొలం ప్రక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ వైర్లకు ఎద్దు తగిలి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందిన ఎద్దు.సుమారు యాభై వేల రూపాయలు నష్టం జరిగిందని, తమని ఆదుకోవాలని రైతు ప్రభుత్వాన్ని వేసుకున్నాడు.

# ధర్నాకు బయల్దేరిన మండల బీసీ నేతలు



**దేవరుప్పుల, విశాలభారతి:**

హైద్రాబాద్ ఇందిరపార్కు వేదికగా బీసీ కులాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్ల కలిపించి రాజ్యాంగ బద్ధంగా చట్ట సభలో ప్రవేశపెట్టాలని కోరుతు తలపెట్టిన 'ఛలో బిసి ల ధర్నా' కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేకల సంపత్ ఆద్వర్యంలో బిసి నేతలు దేవరుప్పుల మండలకేంద్రం నుండి బయలు దేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు, కోతి ప్రవీణ్, వంగ అర్జున్, ఆలకుంట్ల యాదగిరి, రెడ్డిరాజుల రమేష్,బొనగిరి యాకస్వామి, పాము మోహన్,తోటకురి కిష్టయ్య, దశరథ,మహమ్మద్ ఖాసిం, పైండ్ల రవి,తాటిపెల్లి మహేష్,శీల తిరుమలేశ్, భాషిపెల్లి యాకయ్య, కాంటూరి సత్యం,మేకల యాదగిరి,వర్రె మధు, వీరాచారి, బస్వ సోమనర్సయ్య,వెంకన్న, కాడబోయిన యాదగిరి, జనగామ సంతోష్, లోడంగి వెంకటేష్,చిలుకాని రాజు, ఊడుత రాజు కుమా ర్,దరగాని క్రిష్ణ,నలుగురి పరుశరాములు, ఎల కాంటి శోభన్, కుక్కల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా కాంగ్రెస్ నేత హత్య

**మెదక్:** మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతరకు చెందిన కాంగ్రెస్ యువనేత మారెల్లి అనిల్ (35) అనుమానాస్పద రీతిలో మృతిచెందాడు. అతని కుడి భుజం నుంచి రెండు బుల్లెట్లు– దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అయితే ప్రత్యర్థులు ఆయనను కాల్చి చంపినట్లు తెలుస్తోంది. రియల్ వ్యవహారంలో ఈ ఘటనజరిగిందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శవపరీక్ష కోసం అనిల్ మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్

**హైదరాబాద్:** ఫ్యూచర్ సిటీ తెలంగాణ అభివృద్ధికి గేమ్ ఛేంజర్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మూసీ పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊహకు అందదని ఆయన అన్నారు. తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమావేశంలో డిప్యూటీ–సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా సీఎం రేవంత్ రెడ్డి, యావత్ కేబినెట్, ఉన్నతాధికారులను సంప్రదించవచ్చని అన్నారు. మా ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, పెండింగ్ పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రభుత్వం పరిశ్రమలు పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం.